



www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

సోమవారం 19, ఆగస్ట్ 2024 పేజీలు: 04


## ఏసీబీ వలలో అవినీతి తిమింగలం



ఫోకస్ న్యూస్ ప్రతినిధి, సైదులు-ఆగస్టు 18:

కొత్తగూడ మండలంలోని ముసలమ్మ దేవాలయంలో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. కొత్తగూడ మండలం గుంజేడు ముసలమ్మ ఆలయంలో ఈవోగా పని చేస్తున్న భిక్షమాచారి ఆలయ పరిధిలో పూజా సామగ్రి దుకాణం నిర్వహించే నల్లపు సాంబయ్య అనే వ్యక్తిని డబ్బులు డిమాండ్ చేయడంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ఈ రోజు రూ.20వేలు ఈవోకి ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. అనంతరం అనేక విషయాలు వెలుగులోకి వచ్చినట్లు సమాచారం. పూర్తి విచారణ తదుపరి మరిన్ని విషయాలు తెలిసే అవకాశం.

## లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ సేవా తరుణి ఆర్థిక సాయం




తొర్రూర్, (నేటి ఫోకస్ న్యూస్)-ఆగస్టు 16:

మండల కేంద్రంలోని మాటేడ్ గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రుర్ సేవా తరుణి ఆధ్వర్యంలో క్లబ్ ప్రెసిడెంట్ మాధవ పెద్ది వాణి గారి అధ్యక్షతన క్లబ్ ఐపిపి అండ్ ఎల్ సి ఎఫ్ చైర్మన్ వజిన పల్లి శైలజా శ్రీనివాస్ దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మంగళపల్లి ఉప్పలయ్య గత ఎనిమిది సంవత్సరాల నుంచి పక్షవాతంతో బాధపడుతూ కాళ్లు చేతులు పని చేయక తన జీవనోపాధి కోల్పోయినారు.ఆ గ్రామ పెద్దవారు పినాకపాణి స్పందించి లయన్స్ క్లబ్ తరుణి తెలియజేయగా డిస్టిక్ క్యాబినెట్ మెంబర్ లయన్ డాక్టర్ నాగవాణి ఎంజేఫ్ చేత వజిన పల్లి శైలజ శ్రీనివాస్ ఆర్థిక సహకారంతో 10,000 రూపాయలు విలువ చేసే వీల్ చైర్ అందజేయడం జరిగింది. ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎక్కడైతే అవసరం ఉంటాయో అక్కడ సేవా తరుణి ఉంటుంది అని ప్రెసిడెంట్ వాణి అన్నారు. మిగతా 2లో..

## పేదల పక్షపాతి ఝాన్సీరెడ్డి



తొర్రూరు, (నేటి ఫోకస్న్యూస్) -ఆగస్టు 18:

పేదల పక్షపాతి ఝాన్సీ రెడ్డి అని, నియోజకవర్గ అభివృద్ధికి కంకణ బద్ధులై ఉన్నారని కాంగ్రెస్ పాలకుర్తి నియోజక వర్గ సమన్వయ కమిటీ అధ్యక్షుడు హనుమాండ్ల తిరుపతిరెడ్డి అన్నారు. ఆదివారం డివిజన్ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ మండల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అమ్మపురం రోడ్డులోని భద్రకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కాంగ్రెస్ క్యాంపు కార్యాలయంలో మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. దుబ్బ తండాలో కాంగ్రెస్ నాయకులు ధారావత్ సోమన్న ఆధ్వర్యంలో ఆంజనేయ స్వా మి ఆలయంలో పూజలు నిర్వహించి,మొక్కలు నాటి కేక్ కట్ చేశారు. ఎస్సీ కాలనీలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు మాజీ సర్పంచ్ పెదగాని సోమయ్య, తొర్రూర్ మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, కూరగాయల మార్కెట్లో మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు దొంగరి రేవతి శంకర్, బిజ్జాల మాధవి అనిల్, కంటయపాలెం రోడ్లో ఇరానీ చాయ్ నిర్వాహకులు, బస్టాండ్ మిగతా 2లో..







# పేదల పక్షపాతి ఝాన్సీరెడ్డి



(మొదటి పేజీ తరువాయి..)

సెంటర్‌లో కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం, పాల కేంద్రం వద్ద యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు బసనబోయిన మహేష్ యాదవ్ ల ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. విశ్రాంతి భవనంలోని యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమం చేపట్టారు. గెస్ట్‌హౌస్‌లో మున్సిపల్ 2వ వార్డు కౌన్సిలర్ తూనం రోజా ప్రభుదాస్,కాంగ్రెస్ నాయకులు తూనం శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మహా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ ఆధ్వర్యంలో దుబ్బ తండ నుండి పాల కేంద్ర వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పట్టణంలో శాంతి కపోతాన్ని వదిలారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా తిరుపతిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ... సేవా దృక్పథంతో ఝాన్సీ రెడ్డి రాజకీయాల్లో అడుగు వేశారని, పౌరసత్వం రాకుండా అడ్డుపడినా వారసత్వాన్ని బరిలో నిలిపి విజయం సాధించారని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సహకారంతో ఝాన్సీ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గ ప్రజలకు సేవ చేసేందుకు ఝాన్సీ రాజేందర్‌రెడ్డి అమెరికాలో విలాసవంతమైన జీవితాన్ని వదిలి వచ్చారన్నారు. ఎలాంటి అధికారం లేనప్పుడే పేద ప్రజల కోసం పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలను నిర్మించిన ప్రజాసేవకురాలని, అమెరికాలో ఉన్న తెలుగు మహిళల సాధికారత కోసం కృషిచేసి ఎంతోమంది మహిళలకు ఆదర్శంగా నిలిచిన ధైర్యశీలి ఝాన్సీ రెడ్డి అని కొనియాడారు.ఉద్యోగాలు నిరుత్సాహంగా ఉన్న యువత, మహిళల కోసం అండగా నిలిచేందుకు కంటయ పాలెం గ్రామ శివారులో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేస్తున్న సమాజ సేవకురాలు ఝాన్సీ రెడ్డి అని, నిరంకుశ పాలన నుండి పాలకుర్తి ప్రజల కు విముక్తి కల్పించిన వీరవనిత ఝాన్సీ రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నిరంజన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాతోత్ హమ్య నాయక్, పిఏసిఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు



సంతోష్ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, జిల్లా నాయకులు గంజి విజయ పాల్ రెడ్డి, అనుమాండ్ల నరేందర్ రెడ్డి, పెదగాని సోమయ్య, కిషోర్ రెడ్డి, బాపురెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, మున్సిపల్ కౌన్సిలర్లు భూసాని రాము,తూనం రోజా ప్రభుదాస్,నర్మెటి గజానంద్, దొంగరి రేవతి,బిజ్జాల మాధవి, మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు పింగిలి ఉష,మండల అధ్యక్షురాలు ప్రశాంతి,కాంగ్రెస్ నాయకులు గంజి ప్రసాద్ రెడ్డి,దేవేందర్ రెడ్డి,నరేందర్ రెడ్డి,మెరుగు మల్లేశం గౌడ్, అచ్చిరెడ్డి, అశోక్ రెడ్డి, చెవిటి సధాకర్, ధరావత్ సోమన్న, గుండాల నరసయ్య, విక్రమ్ రెడ్డి, కిషన్ యాదవ్, వరప్రసాద్, శంకర్, బిక్షం గౌడ్, జలీల్, నడిగడ్డ శ్రీనివాస్, ముధసాని సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెడికల్ క్యాంపులు అభినందనీయం

- ఉచిత మెడికల్ క్యాంపులు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- కార్పొరేటర్ ప్రేమ్ కుమార్

**ఫోకస్ న్యూస్, మల్కాజ్‌గిరి, కంటోన్మెంట్ ఆగస్ట్ 18:**

సామాన్యులందరికీ వైద్య సౌకర్యం అందుబాటులో తెచ్చి, వారిని ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేందుకు మారేడు పల్లిలోని శేనాయ్ నర్సింగ్ హాస్పిటల్ డైరెక్టర్లు అర్జున్ దీన్ దయాల్, అంకిత దీన్ దయాల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. మల్కాజ్‌గిరి నియోజకవర్గం 139 డివిజన్ లోని శ్రీ వెంకటేశ్వర కాలనీలోని వార్డు కార్యాలయంలో, కోఆర్డినేటర్ మచ్చేందర్ నేతృత్వంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని స్థానిక కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శేనాయ్ నర్సింగ్ ఆధ్వర్యంలో ఉచితంగా వైద్య సేవలు నిర్వహించి పేద ప్రజలకు సామాన్యులకు వైద్య సేవలు అందించి పరీక్షలు జరిపి మందులు ఇవ్వడం ప్రశంసనీయమని, ఇట్లాంటి సామాజిక సేవకు ముందుకు వచ్చినందుకు యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ముక్కు చెవి గొంతు సాధారణ రోగాలతో పాటు, బిపి, షుగర్, క్యాన్సర్ తదితర వ్యాధులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. ఈ సందర్భంగా ఈ.ఎన్.టి డాక్టర్ సౌమ్య మాట్లాడుతూ... ప్రాథమిక దశలోనే వ్యాధులను గుర్తించి మందులు తీసుకొని వాటిని వాడితే వ్యాధులు రాకుండా కట్టడి చేసే వీలుంటుందని ఆమె అన్నారు. ఇలాంటి ఉచిత శిబిరాలను వినియోగించుకుంటూ సర్జరీ లాంటి మేజర్ వ్యాధులు వస్తే మారేడ్పల్లిలోని శేనాయ్ నర్సింగ్ హోమ్ లో వైద్యులను సంప్రదించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ 139 డివిజన్ అధ్యక్షులు సత్యమూర్తి, కాలనీ అధ్యక్షులు బ్రహ్మయ్య, నాయకులు రామ్ కుమార్, శివకుమార్, శ్రీనివాస్, డాక్టర్లు సౌమ్య, శ్రీకాంతి, సూరజ్, హాస్పిటల్ సిబ్బంది, రాకేష్, ప్రవీణ్, కన్నా, సంపూర్ణ, మీనా, తదితరులు పాల్గొన్నారు.





## లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రుర్ సేవా తరుణి

# ఆర్థిక సాయం

(మొదటి పేజీ తరువాయి..)

ఉప్పలయ్య జీవనోపాధి కోల్పోవడం బాధకారం అని పించి ఈ వీల్ చైర్ అందించాలి అని నిర్ణయించుకున్నాను అని శైలజ శ్రీనివాస్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు లేగల వెంకట్ రెడ్డి గారు పాల్గొని విలేజ్ డెవలప్మెంట్ కమిటీ మీ దృష్టికి తీసుకు వెళ్ళగానే ఈ యొక్క కార్యక్రమాన్ని చేయడం అభినందించదగినటు వంటి విషయం అని తెలిపారు లబ్ది పొందినటువంటి కు టుంబ సభ్యులు మాజీ వార్డు సభ్యులు మంగళపల్లి పద్మ మహంకాళి అశోక్ మహంకాళి సాయిబాబు లయన్స్ క్లబ్ ఆఫ్ సేవా తరుణి కృతజ్ఞతలు తెలియజేశారు.



# సిండికేట్ బ్యాంక్ కాలనీ ప్రజలకు కమ్యూనిటీ హాల్ నిర్మిస్తాం..

- ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ హామీ

**ఫోకస్ న్యూస్, ఓల్డ్ బోయిన్‌పల్లి కంటోన్మెంట్ ఆగస్ట్ 18:**

ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ లోని సిండికేట్ బ్యాంక్ కాలనీ ప్రజలకు త్వరలో కమ్యూనిటీ హాల్ నిర్మిస్తామని, కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ తెలిపారు. ఆదివారం సిండికేట్ బ్యాంక్ కాలనీలో స్థానిక నాయకులతో కలిసి ఆయన సందర్శించారు. రోడ్లు, డ్రైనేజీ, వివిధ సమస్యలను పరిష్కారం చేసినందుకు కాలనీ సభ్యులు కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సిండికేట్ బ్యాంక్ కాలనీలో అభివృద్ధి పనులు చేపలు చేయడం జరిగిందని, కాలనీ ప్రజలు కమ్యూనిటీ హాల్ నిర్మించాలని కోరడం జరిగిందని, కాలనీ ప్రజలకు త్వరలోనే కమ్యూనిటీ హాల్ ను నిర్మించి ఇస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు మైపాల్ రెడ్డి, కృష్ణయ్య, మాధవరెడ్డి, సత్యమూర్తి, కమిటీ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# పాలకుర్తి జేజమ్మ జన్మదిన వేడుకలు

పాలకుర్తి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు ఆగస్టు 18

పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ హనుమాండ్ల.ఝాన్సీ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా శ్రీ తిరుమల ఆగ్రో ఇండస్ట్రీస్ అధినేత యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు సాయి కృష్ణ ఆధ్వర్యంలో సుమారు 2000 మంది ప్రజలకు మహా అన్నదాన కార్యక్రమంపాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల.ఝాన్సీ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా పాలకుర్తి మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో శ్రీ తిరుమల ఆగ్రో ఇండస్ట్రీస్ అధినేత ప్రముఖ వ్యాపారవేత్త జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు ఈరెంటీ సాయి కృష్ణ ఆధ్వర్యంలో తీరొక్క రకాల కూరగాయలతో పలు రకాల వంటకాలతో సుమారు 2000 మంది ప్రజలకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ ఆన్నదాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్



పార్టీ ప్రధాన నాయకులు హనుమాండ్ల. తిరుపతిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు గిరగాని. కుమారస్వామి, మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, మాజీ ఎంపీపీ గడ్డం యాక సోమయ్య, కారుపోతుల శ్రీనివాస్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు, బీసీ సెల్ మండల అధ్యక్షులు ,మండల నాయకులు యువజన మండల అధ్యక్షులు, మహిళా మండల అధ్యక్షురాలు, కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని మహా అన్నదానాన్ని స్వీకరించారు



# పెనియల్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**పేదలకు కార్పొరేట్ హాస్పిటల్ మెరుగైన వైద్యం అందించాలి**

**ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీ గణేష్**

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఆగస్ట్ 18:

ప్రస్తుత సమాజంలో పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందడం లేదని, కార్పొరేట్ హాస్పిటల్ వారు ఉచిత మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయడం అభినందనీయమని, కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీగణేష్ అన్నారు. కంటోన్మెంట్ నియోజకవర్గం 8వ వార్డు బొల్లారంలో పెనియల్ ఫౌండేషన్ వారు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని శాసనసభ్యులు శ్రీగణేష్ ప్రారంభించారు. అనంతరం శ్రీగణేష్ మాట్లాడుతూ... ఉచిత వైద్య సేవలు అందిస్తున్న పెనియల్ ఫౌండేషన్ వారిని అభినందించారు. పెనియల్ ఫౌండేషన్ వారు భవిష్యత్తులో కూడా ఇలాంటి ఉచిత వైద్య శిబిర కార్యక్రమాలు ఎన్నో చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంటు బోర్డు మాజీ వైస్ ప్రెసిడెంట్ జయ ప్రకాష్, బోయిన్ పల్లి మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కోదండరాంను కలిసిన దర్గా రవికుమార్

**కోదండరాంకు ఎమ్మెల్సీ ఇచ్చి గౌరవించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు**

**ఆల్ ఇండియా ఎస్.సి.ఆర్.పి.ఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ, దళిత రత్న అవార్డు గ్రహీత దర్గా రవికుమార్**

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఆగస్ట్ 18:



తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటం చేసిన ప్రొఫెసర్ కోదండరాంను, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎమ్మెల్సీగా నియమించడం శుభ పరిమాణమాని, ఆల్ ఇండియా ఎస్.సి.ఆర్.పి.ఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ, దళిత రత్న అవార్డు గ్రహీత దర్గా రవికుమార్ అన్నారు. ఆదివారం ప్రొఫెసర్ కోదండరాం వారి నివాసంలో దర్గా రవికుమార్ మర్యాదపూర్వం కలిసి, శాల్వాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రొఫెసర్ కోదండరాం స్వరాష్ట్రం కోసం ఎన్నో పోరాటాలు చేశారని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయన పోరాటాన్ని గుర్తించి ఎమ్మెల్సీ గా నియమించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

# సదాశివపేటలో ప్రశాంతంగా తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఎన్నికలు

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ( సదాశివపేట టౌన్) ఆగస్ట్ : 18

సంగారెడ్డి జిల్లా సదాశిపేట పట్టణంలోని స్థానిక చేనేత సహకార సంఘ భవనము నందు పద్మశాలి రాష్ట్ర అధ్యక్షుని ఎన్నిక కొరకై 18.8.2024 ఆదివారము నాడు ఉదయము 7:00 నుండి 4 :00 వరకు పోలింగ్ నిర్వహించబడింది. ఇట్టి పోటీలో బ్యాలెట్ పేపర్ నమూనాలో (1) ఒకటవ నెంబర్ మీద బూర మల్లేశం (సిద్దిపేట నివాసి) రాట్నం గుర్తు పై, (2) రెండవ నెంబర్ పైన వల్లకాటి రాజ్ కుమార్ (హైద్రాబాద్ నివాసి)మగ్గం గుర్తుపై పోటీ చేశారు. ఇట్టి కార్యక్రమంలో నందికంది, అనంతసాగర్ , సదాశివపేట మూడు గ్రామాలకు సంబంధించిన పద్మశాలీయులు పాల్గొని తమ యొక్క ఓటు హక్కును వినియోగించుకున్నారు. దాదాపు 4 గంటల వరకు మొత్తం 913 ఓట్లకు గాను 90% ఓటింగ్ అయినట్టు కుల బాంధవులు తెలియపరిచారు. ఇట్టి కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మునిపల్లి విశ్వనాథం, అంబటి విశ్వనాథం, ప్రధాన



కార్యదర్శి నక్క పప్పి, పాతకేరి అధ్యక్షులు చిలువెరి రవికుమార్, రుమాండ్ల రాజు, బామిని రవి కుమార్, వెంకటాపురం జీవన్, గున్నాల సంజీవ్ , నాగారం పెంట్య, వైద్యం కిషోర్, నెల్లి కృష్ణ, మాదాసు నరేష్, చిలువెరి వెంకటేశం, మాణిక్యం, పరమదాసు, తౌడ దామోదర్, కోట రవీందర్, సోమ శంకర్, గుండు రవి, బూస శేఖర్, బొమ్మిడాల శ్రీకాంత్ , సోమ జగదీశ్వర్ , పండాల జగన్నాథం, గున్నాల మల్లేశం మొదలగు వారు పాల్గొన్నారు.



## భీమనపల్లి వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడిరాజు

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి (సదాశివపేట్) ఆగస్ట్ :18

శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని ఈరోజు సదాశివపేట పట్టణంలోని స్థానిక శ్రీ ఈశ్వర మార్కండేయ దేవస్థానం , పాత కేరి నందు నిర్వహించిన క్రీ. శే. భీమనపల్లి రవి – అరుణ దంపతుల తృతీయ పుత్రిక అంబిక, హేమంత్ కుమార్ల వివాహానికి విచ్చేసి వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మిత్రులు బామిని రవి, నర్సింలు గోల్డ్ స్మిత్ , సతీష్ , గుర్రం రవి కుమార్ , భీమనపల్లి లింగం, రాగం అనిల్ , మునిపల్లి రమేష్, తాలెల్మ రాము, సోమశంకర్ మొదలగు వారు పాల్గొన్నారు.

# శ్రీ హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**ఝాన్సమ్మ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన రాయపర్తి మండల కాంగ్రెస్ నాయకులు**

రాయపర్తి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు ఆగస్టు 18

రాయపర్తి మండల కేంద్రంలో ఈరోజు ఉదయం ఉమెన్ ఎంపవర్మెంట్ తెలుగు అసోసియేషన్ ( %ఔజుూూ% ) సహ వ్యవస్థాపకులు, పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ గౌరవబీ శ్రీమతి శ్రీ హనుమాన్ల ఝాన్సీరాజేందర్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలను రాయపర్తి మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా తొలుత మండల పార్టీ కార్యాలయం నుంచి ఝాన్సమ్మ జెండాలను చేతపట్టుకొని జై ఝాన్సమ్మ నినాదాలతో, బాణాసంచా కాల్చి, డీజే మోతలతో వరంగల్–ఖమ్మం ప్రధాన రహదారి గుండా ర్యాలీగా బయలుదేరి ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణానికి చేరుకొని భారీ స్థాయిలో ఉన్న కేక్ కట్ చేసి, ఒకరికి ఒకరు స్వీట్లు తినిపించుకుని జన్మదినోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు. తదనంతరం ఝాన్సమ్మ జన్మదినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారు నిర్వహించిన రక్తదాన శిబిరంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, యువత, అధిక సంఖ్యలో పాల్గొని రక్తదానం చేయడం జరిగింది. అనంతరం ఝాన్సమ్మ జన్మదినోత్సవం సందర్భంగా మహా అన్నదానం" కార్యక్రమం నిర్వహించడం జరిగిందిఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా. నియోజకవర్గ సమన్వయకర్త హనుమాండ్ల తిరుపతిరెడ్డి పిసిసి మాజీ సభ్యులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి గంజి విజయ్ పాల్ రెడ్డి, దేవేందర్ రెడ్డి హాజరైనారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హామ్య నాయక్, రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, రాయపర్తి టౌన్ అధ్యక్షులు మచ్చ రమేష్,ఎమ్మెల్యే గారి వ్యక్తిగత సహాయకులు దొంతి విజేందర్ రెడ్డి, మద్దెల రాజేష్ రాయపర్తి మండల ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళా కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు అధిక సంఖ్యలో పాల్గొని ఝాన్సమ్మ జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది

# సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ పోరాటం చిరస్మరణీయం





### బోయిన్ పల్లిలో ఘనంగా పాపన్న గౌడ్ 374వ జయంతి వేడుకలు

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఆగస్ట్ 18:

తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి ధీరత్వానికి ప్రతీకగా నిలిచిన, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాటం చిరస్మరణీయమని, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జక్కుల మహేశ్వర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టి.ఎన్ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం న్యూ బోయిన్ పల్లి గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ పార్టీల నాయకులు కుల సంఘాల నాయకులు తదితరులు హాజరై, పాపన్న విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జక్కుల మహేశ్వర్ రెడ్డి, టి.ఎన్ శ్రీనివాస్, గౌడ సంఘం అధ్యక్షులు కళ్యాణ్ గౌడు లు మాట్లాడుతూ... సబ్బండ వర్గాల ప్రజలకు, రాజకీయ సామాజిక సమానత్వం కోసం ఎంతో కృషి చేసి చరిత్రలో నిలిచిపోయిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆయన పోరాటంను చిరస్మరణీయమని, ఆయన చేసిన పోరాటాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గౌడ సంక్షేమ సంఘం చైర్మన్ రాజు గౌడ్, సంఘం నాయకులు ఆనంద్ బాబు, టింకు గౌడు, వినోద్ గౌడు రాజు గౌడ్ సంతోష్ గౌడ్, సదనంద్ గౌడ్, పరదామ గౌడ్, వివిధ పార్టీల నాయకులు పాల్గొని, సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



## శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న 374వ జయంతి

హనుమకొండ ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు ఆగస్టు 18

హనుమకొండ కలెక్టర్ కార్యాలయం నందు బీసీ సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో బహుజన పోరాట యోధుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి 374వ జయంతి సందర్భంగా పోరాట యోధుడి చిత్రపటానికి స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య గౌడ సంఘం నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించి జయంతి ఉత్సవాలలో పాల్గొన్న గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా నన్ను ఆహ్వానించడం అలాగే గౌడ కులస్తులతో నాకు ఉన్న అనుబంధం చాలా గొప్పది అలాగే జనగామ జిల్లా పేరును సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జిల్లా నామకరణం చేసేందుకు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజా ప్రతినిధులతో కలిసి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని మన కాంగ్రెస్ ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు వారి రక్షణ కోసం కాటమయ్య రక్షణ కిట్లను పంపిణీ చేస్తానని అలాగే నా నియోజకవర్గంలో పలుచోట్ల నా సొంత నిధులతో సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని పెట్టించేందుకు కృషి చేస్తానని తెలియజేసి అనంతరం సర్వాయి పాపన్న గౌడ్ జీవిత చరిత్రను వ్యాసరచన పోటీల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి రామ్ రెడ్డి అడిషనల్ కలెక్టర్, ఆర్డీవో అధికారులు సర్దార్ పాపన్న గౌడ్ ట్రస్ట్ చైర్మన్ తాళ్లపల్లి రామస్వామి గౌడ్, గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మగాని యాదగిరి గౌడ్, గోప అధ్యక్షుడు చిర్ర రాజు గౌడ్, గట్టు రమేష్ గౌడ్, టిపిసిసి లీగల్ రాష్ట్ర కోఆర్డినేటర్ కూనూరు రంజిత్ గౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్ తో పాటు గౌడ సంఘ నాయకుడు తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం

### ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి

నేటి ఫోకస్ న్యూస్, ఉప్పల్:

నాచారం డివిజన్ కి చెందిన అనంతమ్మ అనారోగ్య సమస్యతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాచారం డివిజన్ అధ్యక్షుడు బండారం శ్రీకాంత్ గౌడ్ వెంటనే స్పందించి అనంతమ్మ ఆరోగ్య సమస్యను ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డికి తెలియజేయడంతో.. అత్యవసర చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి పథకం కింద ఎల్ ఓ సి ద్వారా రూపాయలు రెండు లక్షల 50 వేలు మంజూరు చేయించి, ఎల్ ఓ సి పత్రాన్ని వారి కుటుంబ సభ్యులకు ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాచారం డివిజన్ అధ్యక్షుడు బండారం శ్రీకాంత్ గౌడ్, జాఫర్, ప్రవీణ్ చారి, శ్రీమంత్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జేజమ్మ పుట్టినరోజు వేడుకలు

### ఘనంగా హనుమండ్ల ఝాన్సీ రెడ్డి జన్మదిన వేడుకలు

పెద్దవగర ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు ఆగస్టు 18



పెద్దవంగర మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద ఝాన్సీ రెడ్డి పుట్టినరోజు వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి టపాసులు కాల్చి, మిఠాయిలు పంపిణీ చేసి మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది .ఈ సందర్భంగా ముద్దసాని సురేష్ మాట్లాడుతూ బందిలో ఉన్న పాలకుర్తికి విముక్తి కల్పించిన ఘనత ఝాన్సీ రెడ్డి గారిది అని, గడీల పాలన నుండి విముక్తి కల్పించి. పాలకుర్తిలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి నిరంతరం ప్రజాసేవచేస్తూ పాలకుర్తి ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే నాయకురాలు హనుమండ్ల ఝాన్సీ రెడ్డి , ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని చిరకాలం, కలకాలం సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో,ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ప్రధాన ముఖ్య నాయకులు హనుమాన్ల తిరుపతి రెడ్డి మాజీ TPCC సభ్యులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి , పెద్దవంగర మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి గంజి విజయపాల్ రెడ్డి, పెద్ద వంగర మండల పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్ , ఉపాధ్యక్షులు రంగు మురళి, జిల్లా నాయకులు నియోజకవర్గ యూత్ నాయకులు, మండల ముఖ్య నాయకులు, మహిళా మండల నాయకులు, మండల యూత్ నాయకులు, నియోజకవర్గ NSUI నాయకులు ,సోషల్ మీడియా కోఆర్డినేటర్ లు ముఖ్యకార్యాకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆశీస్సులు అందుకున్న బిజెపి సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గోదావరి అంజి రెడ్డి

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ( స్టేట్ కోఆర్డినేటర్ బామిని రఘుపతి) ఆగస్టు :18



సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం పట్టణంలో శ్రావణమాస బోనాల పండుగ సందర్భంగా రామచంద్రపురం ఐదుగుళ్ల పోచమ్మ దేవస్థానం అధ్యక్షులు ఆహ్వాన మేరకు ఐదుగుళ్ల పోచమ్మ దేవాలయంలో పోచమ్మ తల్లి దీవెనలు అందుకున్న శ్రీమతి గోదావరి అంజి రెడ్డి గారు రామచంద్రపురం పట్టణం లోని వివిధ అమ్మవార్ల దేవాలయాల వద్దా దేవాలయ కమిటీ సభ్యులందరితో కలిసి అమ్మవారి పూజలో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా ఆలయ కమిటీ సభ్యులు శ్రీమతి గోదావరి అంజి రెడ్డి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బలరాం రవి కుమార్ యాదవ్,రామచంద్రాపురం డివిజన్ బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు బసమ్మ, ప్రధాన కార్యదర్శి సంతోషి, భారతి నగర్ డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు గీత, ఉపాధ్యక్షురాలు భగవద్గీత సీనియర్ నాయకులు రాములు యాదవ్,జి మల్లేష్, లక్ష్మణ్ గౌడ్,వెంకటేష్, శేఖర్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు

## గీత కార్మిక సంఘ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ పాపన్న గౌడ్ జయంతి

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి( సదాశివపేట టౌన్ ) ఆగస్టు : 18



సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో గీత కార్మిక సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలు ఇట్టి కార్యక్రమంలో కేకే గౌడ్,తేజ గౌడ్,పెద్ద గౌడ్, మనోహర్ గౌడ్, శంకర్ గౌడ్, మాణిక్యం గౌడ్,మల్లేశం గౌడ్, స్వర్ణకార సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మామిడి రాజు, స్వర్ణకార సంఘం పట్టణ అధ్యక్షులు నర్సింగ్ రావు, శంకర్ గౌడ్,మచ్చేందర్ పాండు, జగదీశ్వర్ గౌడ్,గీతా కార్మిక సంఘ సర్వ సభ్యులందరూ పాల్గొన్నారు.సర్దార్ పాపన్న గౌడ్, చేసిన సేవలు మరువలేని మని తన బాటలోనే నడుస్తామని అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, సత్యనారాయణ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.